ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8 ]
Total No. of Printed Pages : 8 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45 ]
Total No. of Questions : 45 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

**Code No. : 04-L**

# B

# CCE RR
**Revised & Unrevised**

Question Paper Serial No. **90**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
## Subject : First Language — TELUGU

**(ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Repeater)**

ದಿನಾಂಕ : 22. 09. 2020 ] [ Date : 22. 09. 2020

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-45 ರವರೆಗೆ ] [ Time : 10-30 A.M. to 1-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 45 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమెనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివెపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివెపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమెనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**

**Tear here**

I. కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : 6 × 1 = 6

1. అత్యంతము — ఇది ఈ సంధియగును

(ఏ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి

(సి) యణాదేశ సంధి (డి) ఇకార సంధి

2. పుణ్యకాలం — ఇది ఈ సమాసమగును

(ఏ) ద్వంద్వ సమాసం (బి) కర్మధారయ సమాసం

(సి) ద్విగు సమాసం (డి) తత్పురుష సమాసం

3. కొఱకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఏ) ద్వితీయా (బి) తృతీయా

(సి) పంచమీ (డి) చతుర్థీ

4. వేడుక — దీని రూపాంతరము

(ఏ) వేడ్క (బి) వాడిక

(సి) వాడుక (డి) వాడు

5. యశము — ఇది ఈ గణమగును

(ఏ) భ గణము (బి) న గణము

(సి) మ గణము (డి) స గణము

6. సరోవరం, కొలను అను పదాలకు పర్యాయ పదముల నిచ్చు పదం

(ఏ) బావి (బి) కాలువ

(సి) సరస్సు (డి) సముద్రం

II. కింది వాటికి పద సంబంధాలను రాయండి : 4 × 1 = 4

7. అవసరం × అనవసరం :: అధికారం × ......................... .

8. వేషం : వేసం :: భాష : ......................... .

9. ఆ, ఈ, ఏ లు : త్రికములు :: ఏ, ఓ, అర్ లు : ......................... .

10. క్రియ : పనిని తెలుపునది :: నామవాచకము : ......................... .

III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : 7 × 1 = 7

11. దూడ పాలు త్రాగే దాకా ఆవు ఎలా ఉంది ?

12. చంద్రకేదారంలో చీకటి ఏమి చేసింది ?

13. హాట్‌మేల్ అధినేత ఎవరు ?

14. రైతును మేలుకొలిపే అలారం గడియారం ఏమిటి ?

15. ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుగొన్నది ?

16. వాతావరణానికి సంబంధించిన సామెతను తెల్పండి.

17. తండ్రిమాట కోసం అడవికి వెళ్ళింది ఎవరు ?

IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20

18. 'పంపా సరోవర' మనే పేరు ఎలా వచ్చింది ?

19. ఎలాంటి ప్రాంతాల్లో మేయకూడదని ఆవు దూడకు చెప్పింది ?

20. ఇరులకన్నా అందమెక్కడా కానరాదని కవి ఎందుకన్నాడు ?

21. పాండవాంగన ఎలా బాధ పడాలని కర్ణుడు ఆశిస్తాడు ?

22. 'ఆదాయసేకరణ' అనగా ఏమిటి ?

23. రైతులకు ఇష్టమైన ఆటలు ఏమిటి ?

24. సాహిత్య కళాభిజ్ఞతను ఎలా పొందవచ్చు ?

25. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

26. వృద్ధమాతాపితలున్న ఇల్లు ఎలా వుంటుంది ?

27. పాండవులు ధృతరాష్ట్రుని ఇంటిలో పెరగటానికి కారణం ఏమిటి ?

V. **కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి :** 2 × 3 = 6

28. పింగళి సూరన

29. డా. అంతటి నరసింహం

VI. **కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము :** 1 × 3 = 3

30. నాపయికూర్మి తద్గురు జనంబులపై నిడి మౌని కన్యకా

VII. **కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** 1 × 3 = 3

31. సీత ముఖము చంద్రబింబము వలె అందముగా వున్నది.

VIII. **కింది సామెతలలో ఒకదానిని వివరించండి :** 1 × 3 = 3

32. అనువుగాని చోట అధికుల మనరాదు.

*లేదా*

పేదవాని కోపం పెదవికి చేటు.

IX. కింది వానికి సందర్భములను వివరించండి : 6 × 3 = 18

33. వనధి లోపల లంక వడి గూలగంటి.

34. ఇంద్ర జాలమనిపించెడి, అర్జును కన్న తల్లివే!

35. మాకును చిత్తంబుల మృగయా కౌతుకమతిశయిల్లినది.

36. శరీరమాద్యంఖలు ధర్మ సాధనమ్.

37. ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.

38. కాయలతో పాటు కౌరవులును జలజల రాలి పడినారు.

X. కింది పద్యాన్ని సారాంశాన్ని రాయండి : 1 × 4 = 4

39. అలివేణి బంతిపువ్వులు తాల్చిజగము
ప్రభల తీర్థపు సేవ బయనమె పోవ
చెరుకు గానుగడాసి చెమటోడ్చి తీసి
కర్షకు డందిచ్చుకడు తీపి రసము.

XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : 1 × 4 = 4

40. చదువదియెంత ................................................
..................................................................
..................................................................
.................................... నేర్చునటయ్య భాస్కరా!

లేదా

తనకున్గాని ధనంబదేల? ....................................
..................................................................
..................................................................
................................ గిరిశా! యాశాన సోమేశ్వరా!

XII. కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : $2 \times 4 = 8$

41. 'మమకారం' పాఠంలోని సారాంశమును రాయండి.

*లేదా*

ఆశ్రమాన్ని వదలి వేళ్ళేటప్పుడు శకుంతల ఎలా బాధపడింది ?

42. కంబారగారి బాల్యం మరియు ప్రాథమిక విద్యాభ్యాసం గురించి రాయండి.

*లేదా*

కంబారగారు చిత్రపరిశ్రమలో చేసిన కృషిని గురించి రాయండి.

XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి : $1 \times 4 = 4$ ( $2 \times 2 = 4$ )

ఆంధ్రకవితాకన్య యౌవనపుటొయ్యారములతో నచటనే విజృంభించినది. అష్టదిగ్గజములైన అల్లసానిపెద్దన, రామరాజ భూషణుడు, ముక్కు తిమ్మన, పింగళి సూరన, ధూర్జటి, అయ్యల రాజురామభద్రుడు, మాదయ్యగారిమల్లన, తెనాలి రామలింగాదులు అచటనే వెలసిరి. రాయలే స్వయముగా సంస్కృతాంధ్రములందు కవి, మహాపండితుడు. అందులకు నిదర్శనము తెలుగులో నాతడు వ్రాసిన ఆముక్తమాల్యద కన్నడ, తమిళ కవులనుగూడ పోషించెను. కవిత్వం, సంగీతం, నాట్యం, శిల్పం, చిత్రలేఖనం అను లలితకళలన్నియు రాజాదరణ పాత్రములు.

43. *ప్రశ్నలు :*

అ) అష్టదిగ్గజముల పేర్లను తెలుపుము ?

బ) రాజాదరణ పొందిన లలితకళలను తెల్పండి.

XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి : $1 \times 5 = 5$

44. మీ గ్రామమందు మంచినీటి సౌకర్యమును కల్పించవలసినదిగా కోరుతూ మీ గ్రామాధికారికి లేఖ రాయండి.

*లేదా*

మీ పాఠశాలలో జరుపుకొన్న గాంధీ జయంతిని వివరిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

XV. **కింది వానిలో ఒక దానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి :** 1 × 5 = 5

45. విద్యార్థులు - సంఘసేవ

**లేదా**

కంప్యూటర్ - దాని ప్రయోజనాలు